విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 22,డిసెంబర్ 2023

13వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

జిల్లా రైతు సంఘం మహాసభల కరపత్రాలు విడుదల
జిల్లా రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్...సి.మల్లికార్జున

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్ : ఏపీ రైతు సంఘం జిల్లా విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం అనంతపురంలోని స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. రైతుసంఘం నాయకులు జిల్లా మహసభల కరపత్రాలు విడుదల చేశారు.ఈ సమావేశానికి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండి రామకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సి.మల్లికార్జున, జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి డి చిన్నప్ప యాదవ్‌లు హాజరై మాట్లాడుతూ అనంతపురం జిల్లా వ్యవసాయంపై పూర్తిగా ఆధారపడిన జిల్లా, జిల్లాలో వ్యవసాయం అభివృద్ధి చెంది రైతుల సుఖ సంతోషాలతో ఉంటేనే జిల్లా వ్యాప్తంగా ఉన్న పట్టణాలు అభివృద్ధి చెందుతాయి. వాస్తవాన్ని గుర్తించిన అనంతపురం జిల్లా రైతు సంఘం అనునిత్యం అహర్నిశలు వ్యవసాయం అభివృద్ధి చెందటానికి రైతుల సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటాలు,ఆందోళనలు చేపట్టిందన్నారు. జిల్లాలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనేక రైతాంగ ఉద్యమాలను నిర్వహించి కరువులకు నిలయమైన ఈ జిల్లాకు కృష్ణా జలాలు మళ్ళించి త్రాగునీరు, సాగునీరు అందించాలని గత 50 సంవత్సరాలుగా జిల్లా రైతు సంఘం వివిధ రూపాలలో ఆందోళనలు నిర్వహించడం ద్వారా నేటికీ శ్రీశైలం డ్యాం ద్వారా జిల్లాకు హంద్రీనీవా నీరు రావడానికి రైతు సంఘం పోరాటం మరువలేనిదని అన్నారు. పీఏబీఆర్ కుడికాలువ ద్వారా 49 చెరువులకు నీరుకై పోరాడి 10 టీఎంసీల జీవో సాధించడంలో రైతు సంఘం అనేక పోరాటాలు నిర్వహించి సాధించింది. అని తెలిపారు. హెచ్చెల్సి కెనాల్ ను ఆధునికరించాలని, అనేక దఫాలుగా కాలువను పరిశీలించి ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్ళిందని చెప్పారు. జిల్లాలో చివరి ఆయకట్టు వరకు నీరు ఇవ్వాలని పోరాటం చేస్తున్నది ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అని గుర్తుచేశారు. వరుస కరువుతో ఇబ్బందులు పడుతున్న జిల్లా రైతాంగని ఆదుకోవాలని, నష్టపోయిన పంటలకు నష్టపరిహారముకై, రైతులు తీసుకున్న అప్పులన్నీ రద్దు చేయాలని, పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని,డ్రిప్, స్పింకర్లపై ఉన్న జీఎస్టీని రద్దుచేసి జిల్లా రైతులకు 100శాతం సబ్సిడీతో అందించాలని, పంపు చెట్లకు మీటర్లు బిగించకూడదని పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించింది రైతు సంఘం మని తెలిపారు.రైతుల ఆత్మహత్యలు వలసలను వెలుగులోకి తీసుకురావడానికి కేరళ, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలకు మీడియా మిత్రులను తీసుకొని ఆయా రాష్ట్రాలలో పర్యటించి పాలక ప్రభుత్వం కళ్లు తెరిపించుటకు కృషి చేసిందన్నారు. మూడు నల్ల వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని,వ్యవసాయాన్ని కార్పొరేట్ కంపెనీలైన ఆదాని, అంబానీలకు అప్పగించే నల్ల చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని జరిగిన చారిత్రకమైన ఉద్యమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ముఖ్యపాత్ర పోషించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ రైతాంగ వ్యవస్థ విధానాలను వ్యతిరేకంగా వ్యవసాయం నిలవాలి-రైతు గెలవాలి అనే నినాదంతో భవిష్యత్తు వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవడం కోసం పోరాటాలు నిర్వహించడానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర మహాసభలు 2024 జనవరి 8 తేదీలలో రాజమండ్రిలో జరుగుతయాన్నారు. జిల్లా రైతాంగ 13వ మహాసభ డిసెంబర్ 29వ తేదీన అనంతపురం జిల్లాలో స్థానిక బిజిఆర్ కల్యాణమండపంలో జరుగుతుందని తెలియజేశారు.ఈ మహాసభలలో జిల్లా రైతు సంఘం ఎదుర్కొంటున్న రైతాంగ సమస్యల పైన చర్చించి రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ప్రణాళికలు ఉద్యమ కార్యాచరణ చేపట్టాలన్నారు.ఈ సభను జిల్లా నలుమూలల నుంచి ప్రజలు, రైతులు, వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు వెంకట నారాయణ, మనోహర, నగేష్, సత్తార్,గోపాల్, జిల్లా రైతు సంఘం కార్యవర్గ సభ్యులు సనప రామకృష్ణ ,మధు యాదవ్, రామాంజనేయులు, ఆదినారాయణ, జిల్లా రైతు సంఘం నాయకులు లలితమ్మ, జోసెఫ్,వెంకట రాముడు బ్యాల్లఅంజి నేయిలు, నాగభూషణ, రామంజి, తదితరులు పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులే అధికారులా..?

విశాలాంధ్ర - పామిడి : రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల కనసన్నుల్లో పామిడి రిజిస్టర్ కార్యాలయం రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులేకు వత్తాసు పలుకుతున్న కార్యాలయం సిబ్బంది సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు తమ కార్యాలయంగా కొనసాగుతుంది. సోమవారం సాయంత్రం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సీనియర్ సకహితురాలు కుర్చీలో పామిడి వి కొండాపురం బుడగ జంగాల కాలనీకి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల కూర్చోవడం గమ్మార్థం.అదే కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న వ్యక్తి సదరు రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల అడిగిన ప్రశ్నలకు నిలుచుని సమాధానాలు చెపుతున్నాడు.పామిడి విశాలాంధ్ర విలేఖరి అటుగా వెళ్లి చూడగా రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల కూర్చున్న సమయంలో సదరు నాయకుడు ఫోటోలు కెమెరాలో బంధించాడు.సదర్ కంప్యూటర్ ఆపరేటర్‌ను సీనియర్ సహాయకురాలు కుర్చీలో కూర్చున్నారని ప్రశ్నించగా అన్న కుర్చీలో నుంచి లే అన్న లే అన్న లే లే అని చెప్పడం కోసమేరుపు..? ఇలా కార్యాలయ సిబ్బంది చేయడానికి వివిధ పనులతో వచ్చిన ప్రజలు ముక్కున వేళ్ళు వేసుకొని చోద్యం చూస్తున్నారు. సదరు ఉన్నత అధికారులు ఎలాంటి రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల..?రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు వత్తాసు పలుకుతున్న సిబ్బందిపై చర్యలు ఆ శాఖను ప్రతిష్టను కాపాడాల్సిందిగా మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

జాతీయస్థాయి క్రీడాకారులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-రాప్తాడు: తమిళనాడులోని కోయంబత్తూరులో ఈనెల 27 నుంచి 29 వరకు జరగనున్న జాతీయస్థాయి జూనియర్ త్రోబాల్ జట్టుకు రాష్ట్రం తరపున ఆడేందుకు రాప్తాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న నరసింహ, అంజలి ప్రియ, ఇందు అనే విద్యార్థులు ఎంపికయ్యారు. ఈక్రీడాకారులు కోయంబత్తూరుకు వెళ్లేందుకు ఖర్చుల నిమిత్తం సీఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా కురుబ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రాప్తాడుకు చెందిన దండు రామాంజనేయులు ఒక్కొక్కరికి రూ.5 వేలు చొప్పున రూ.15వేలు అందజేశారు.ఈ క్రీడాకారులను ఆదుకోవడం పట్ల దండు రామాంజనేయులును, హెచ్ఎం నర్సింహులు, పీడీలు రాజశేఖరరెడ్డి, ఎన్.కేశవ మూర్తి, సిబ్బంది, సీనియర్ క్రీడాకారులు చిట్రా ఆది, తరుణ్, చైతన్య, నగేష్ తదితరులు అభినందించారు. క్రీడలను ప్రోత్సహించేందుకు ఇలాంటి దాతలు ఆర్థిక సాయం అందించేందుకు ముందుకు రావడం హర్షనీయమన్నారు.

పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలి
జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్

విశాలాంధ్ర - అనంతపురం వైద్యం : జిల్లాలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించేందుకోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.గురువారం అనంత పురం నగరంలోని పిటిసి గ్రౌండ్లో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ప్రారంభోత్సవ ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 26వ తేదీన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని, ప్రారంభ కార్యక్రమం కోసం పిటిసి గ్రౌండ్ లో ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లను చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఆడదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ఇందులో భాగంగా క్షేత్రస్థాయిలో క్రీడా నైపుణ్యం కలిగిన యువతను గుర్తించాలని, ప్రతి ఒక్కరికి ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించాలన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టేందుకు ఏర్పాటు చేయాలన్నారు. క్రీడాకారులకు అవసరమైన సదుపాయాలను కల్పించాలన్నారు. ఐదు రకాల క్రీడలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గ్రంధి వెంకటేష్, డిఎస్డిఓ నరసింహారెడ్డి, డిఎల్డీవో ఓబులమ్మ, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ రమణారెడ్డి, ఆయా శాఖల అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

సీపీఐ గ్రామ కమిటి ఎన్నిక

విశాలాంధ్ర - కూడేరు : మండల పరిధిలోని జల్లిపల్లి లో గురువారం సిపిఐ శాఖ సమావేశం నిర్వహించి శాఖ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శాఖా కార్యదర్శగా వడ్డే రామాంజనేయులు, సహాయ కార్యదర్శిగా వన్నురు స్వామి, నరసింహులు తోపాటు 9మంది కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. అజీవలి, చంద్రప్ప, రామకృష్ణ, లోకనాథ్, నాగభూషణ, మౌలాలి, భాష, నారాయణ, సంధ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రైతు సంఘం తాలూకా ఉపాధ్యక్షులు టి రమణ, నాయకులు వెంకటేష్, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైలు గా పలువురు యువకుల ఎంపిక

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన ఎస్సై రాత పరీక్ష ఫలితాల్లో కళ్యాణదుర్గం ప్రాంతానికి చెందిన పలువురు యువకులు ఎంపికయ్యారు. ఎంపికైన యువతి యువకులను స్థానికుల అభినందించారు కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన గౌతమ్ సాయి ఎస్ఐ రాత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించారు. బ్రహ్మసముద్రం మండలం సూగేపల్లికి చెందిన కురుబ జ్యోతి, బెలుగుప్ప మండలం కాల్వపల్లికి చెందిన వడ్డే అశోక్,ఇదే మండలం దుద్దేకుంట గ్రామానికి చెందిన అనిల్ కుమార్, రమనేపల్లికి చెందిన మంజునాథ ఎస్సై రాత పరీక్షల్లో ఉత్తీర్ణత పొంది ఉద్యోగం సాధించారు. కష్టపడి చదివి లక్షసాధనలో విజేతగా నిలిచిన వీరందరికీ నియోజకవర్గ ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

చలో విజయవాడ పోస్టర్లు విడుదల

విశాలాంధ్ర-ఉరవకొండ: తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రభుత్వంపై తీవ్రమైన ఒత్తిడిని తీసుకురావడానికి జనవరి 6వ తేదీన చలో విజయవాడ లో నిర్వహించే వర్కర్స్ యూనియన్ రాష్ట్రస్థాయి సమావేశా లుకు పెద్ద సంఖ్యలో కార్మికులు తరలిరావాలని కోరుతూ సమావేశానికి సంబంధించిన పోస్టర్లను గురువారం స్థానిక ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయం ఆవరణలో యూనియన్ నాయకులు విడుదల చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాసులు, మల్లికార్జున, రామంజి,మూర్తి మాట్లాడుతూ ఆర్డబ్ల్యూఎస్ మరియు సిపిడబ్ల్యూఎస్ స్కీం పరిధిలో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కనీస వేతన చట్టం అమలు చేయాలని థర్డ్ పార్టీ కాంట్రాక్టర్ గా పని చేస్తున్న తమను అప్కస్ లోకి విలీనం చేయాలని తదితర అనేక డిమాండ్లతో సమావేశాన్ని నిర్వహించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించు కోనున్నట్లు వారు తెలిపారు.

పోలీసు స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ

విశాలాంధ్ర-పామిడి: పట్టణ పరిధిలోని పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో గ్రామస్థాయి లో మహిళలు పోలీసులు సమస్యలపై దృష్టి పెట్టి మరింత శ్రమ పడాలని ఎప్పటికప్పుడు గ్రామాల్లో సమస్యలు సమాచారాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. అనంతరం పోలీస్ స్టేషన్లో రికార్డులను పరిశీలించారు కేసులు పురోగతిపై అడిగి తెలుసుకున్నారు స్టేషన్ ఆవరణని,స్టేషన్లోని రిసెప్షన్లు లాకపు కంప్యూటర్ గది రైటర్ గది పరిశీలించారు స్టేషన్ ఆవరణంలో పచ్చదనం పెంపొందించాలని ఆహ్లాదకరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు గ్రామాలలో ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరిస్తున్న వారి వివరాలను వెంటనే అధికారులకు దృష్టికి తీసుకురావాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ, దొంగతనాల కట్టడిపై దృష్టి పెట్టాలి. సాయంత్రం వేళల్లో రోడ్డుపై విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని ఆదేశించారు. అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పామిడి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

27 నుండి మున్సిపల్ కార్మికులు సమ్మెకు సిద్ధం కావాలి

- మున్సిపాలిటీలో తొలగించిన క్లాప్ ఆటో డ్రైవర్లను విధుల్లోకి తీసుకోవాలి
- ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్

విశాలాంధ్ర-గుంతకల్లు: మున్సిపల్ అవుట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని ఎఐటియుసి అనుబంధం ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం గుంతకల్ పట్టణ కేంద్రంలోని బిటీ పక్కీరప్ప భవన్ లో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సమితి సభ్యుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాజేష్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపల్ అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేసి జగన్మోహన్ రెడ్డి మాటనిలుపుకోవాలన్నారు,కార్మికుల్ని పర్మినెంట్ చేసేంత వరకూ కనీస వేతనం 26 వేలు ఇవ్వాలన్నారు.కార్మికులను పర్మినెంట్ చేయకపోయినా వారిని ప్రభుత్వ ఉద్యోగులంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇవ్వడం లేదన్నారు.ఓకే రంగంలో పనిచేస్తున్న కార్మికుల వేతనాల్లో వ్యత్యాసం తీసుకొచ్చి కార్మికలలో రెండు చీలికలు తీసుకొచ్చిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదే అన్నారు.కరోనా విపత్తులో పనిచేసి మరణించిన కార్మికుల కుటుంబాలకు 50 లక్షల రూపాయలు చెల్లించాలన్నారు.పర్మినెంట్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న సరెండర్ లీవుల ఎన్కామెంట్ సత్వరం విడుదల చేయాలని జిపిఎఫ్ ఖాతాలు తెరవాలన్నారు.60 సం,లు పూర్తి అయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను తీసుకోవాలన్నారు.క్లాప్ డ్రైవర్లకు కనీస వేతనం 18,500 రూపాయలు ఇస్తూ సాంఘిక భద్రత కల్పించాలన్నారు.అనారోగ్యంతో భాదపడుతున్న ఔట్సోర్సింగ్ కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను తీసుకోవాలన్నారు.పై డిమాండ్ల సాధనకు డిసెంబర్ 27 నుండి సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జి.చిరంజీవి,ఎఐటియుసి గుంతకల్ అధ్యక్ష,కార్యదర్శులు సురేష్,ఈశ్వరయ్య, మున్సిపల్ కార్మికుల సంఘం అధ్యక్ష,కార్యదర్శులు కొండయ్య, నర్సయ్య, నాయకులు చిన్నా,నాగరాజు,రామాంజినమ్మ,వాసు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురండి



విశాలాంధ్ర - ఉరవకొండ : గ్రామీణ తాగునీటి సరఫరా, పారిశుద్ధి శాఖ స్కీం పరిధిలో థర్డ్ పార్టీ ఉద్యోగులుగా పనిచేస్తున్న తమను అప్ కస్‌లో విలీనం చేయడానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డికి తాగునీటి సరఫరా కార్మికులు విజ్ఞప్తి చేశారు. గురువారం మాజీ ఎమ్మెల్యేని కార్మికులకు కలిసి సమస్యలను విన్నవించారు. యూనియన్ నాయకులు మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా చాలీచాలని జీతాలతో రాత్రి పగలు పని చేస్తున్నామని తాము కూడా ఐటిఐ,డిగ్రీ,ఇంటర్, పదవ తరగతి ఉత్తీర్ణులైన వారు ఎక్కువ మంది కార్మికులుగా పనిచేస్తున్నామని తెలిపారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం మాకు 18 నుంచి 21 వేల రూపాయలు జీతం ఇవ్వాల్సి ఉండగా కాంట్రాక్టర్ కేవలం 6 నుంచి 12 వేల రూపాయలు మాత్రమే జీతాలు ఇస్తున్నారని అది కూడా నెల నెల సక్రమంగా ఇవ్వడం లేదని తమ ఆవేదనను మాజీ ఎమ్మెల్యే కి తెలిపారు. థర్డ్ పార్టీ కాంట్రాక్టు కింద పనిచేస్తున్న తమను అప్కాసులోకి విలీనం చేసి ఈపీఎఫ్ మరియు ఈఎస్ఐ అమలు చేయాలని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతోమంది కాంట్రాక్టు ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించారని తాము కూడా 1500 మంది పనిచేస్తున్నామని మా అందరికీ కూడా న్యాయం చేయాలని మా సమస్య లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యేకి వారు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు శ్రీనివాసులు రామాంజి,మల్లికార్జున, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

బాబుష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారేంటి

విశాలాంధ్ర-బొమ్మనహల్ : మండలంలోని దర్గా హొన్నూర్ గ్రామంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు ఆదేశాల మేరకు గురువారం బాబు ష్యూరిటీ భవిష్యత్తారంటీకార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు కేసప్ప మాట్లాడుతూలి వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనని తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుకుంటే వారికి ఏడాది 15000 రూపాయలు,ఆడబిడ్డనిధి క్రింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి స్త్రీకి నెలకు 1500 రూపాయలు, దీపం పేరుతొ ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్ లు ,మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 20 లక్షల మంది నిరుద్యోగులకు నెలకు 3000 నిరుద్యోగ భృతి, ప్రతి రైతుకు ఏడాదికి 20000 ఆర్థిక సాయం తదితర పథకాలతో ప్రతి ఇంటికి ఏడాదికి 1,22,000 రూపాయల ఆర్థిక సాయం చేయబోతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ముక్కన్న, మహమ్మద్, రఫీ, సల్మాన్, వలి, ఆనంద్, నాగరాజు, హేమంత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్పయాత్ర

విశాలాంధ్ర-యాడికి: యాడికి మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి గుడి ప్రక్కన వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా ఈ ఓ ఆర్ డి వెంకటేష్, ఎంపీడీవో లక్ష్మీనారాయణ,పంచాయతీ ఈవోఎర్రి స్వామి, గవర్నమెంట్ డాక్టర్ పరమేశ్వర్, హౌసింగ్ ఏఈ,వ్యవసాయ శాఖ అధికారి, ఎస్బిఐ బ్యాంకు వారు వివిధ శాఖల అధికారులు, కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించారు.జిల్లా కార్యదర్శి పందు లక్ష్మీదేవి, ఓబీసీ మోర్చా జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగ శేఖర్ తాడపత్రి అసెంబ్లీ కో కన్వీనర్ పొట్టే గంగాధర్ మాట్లాడుతూ ఈరోజు ఉజ్జల పథకం ద్వారా 10 మంది లబ్దిదారులకి ఉచిత ఇండియన్ గ్యాస్ కనెక్షన్ తరఫున ఇవ్వడం జరిగింది. కెజి బియ్యం 10 రూపాయలు ఉన్నప్పుడు 2/- రూపాయలకు ఇచ్చిన నందమూరి తారక రామారావు దేవుడన్నారు. అదే కేజీ బియ్యం 25 /- ఉన్నప్పుడు కేజీ 1/- ఇచ్చిన రాజశేఖర్ రెడ్డిని మహానేత అని, భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారు కరోనా కష్టకాలంలో కూడా బియ్యం రేటు 50/- రూపాయలు ఉన్నా కూడా 2019 నుంచి ఈరోజు వరకు నేటి నుంచి మరో ఐదు సంవత్సరాలు ఉచితంగా ఇస్తున్న ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారిని మనమందరం నిండు మనసుతో 2024 ఎన్నికలలో మద్దతు ఇవ్వాలని ప్రతి ఒక్కరిని వేడుకోవడం జరిగింది.ఈ వికసిత్ భారత సంకల్పయాత్ర ఇంత దిగ్విజయంగా ఇస్తున్న ఇంచార్జ్ మహేష్ కి దాదాపు 800 మంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి యాడికి మండల బిజెపి తరఫున ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు వద్ది రాజశేఖర్,కంబగిరి రాముడు, ఓబిసి మోర్చా అధ్యక్షులు గుండా కృపాకర్, కార్యదర్శి రామకృష్ణ, కార్యకర్తలు, పాల్గొన్నారు.

విద్యార్థులు గ్లోబల్ లీడర్లుగా ఎదగాలి

విశాలాంధ్ర-రాప్తాడు: పాఠశాల విద్యార్థులు గ్లోబల్ లీడర్లుగా ఎదిగేందుకు సీఎం జగన్ అన్ని విధాల కృషి చేసస్తోందని ఎమ్మెల్యే అభివృద్ధి ప్రకాష్ రెడ్డి అన్నారు. సీఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా రాప్తాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్లు, లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ కొత్త కార్డులు పంపిణీ చేశారు. రాప్తాడు, కుంటిమద్ది జెడ్పీహెచ్ ఎస్ లో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల మేలు కోరుతున్న సీఎం జగన్ దీర్ఘకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అదేవిధంగా రామగిరి మండల కేంద్రం కుంటిమద్ది జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో కూడా 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్లు పంపిణీ చేశారు. రామగిరి, రాప్తాడులో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. పిల్లలకు జ్ఞాన సంపద మరింత పెంచుకునే విధంగా సీఎం జగన్ ట్యాబ్లు పంపిణీ చేస్తున్నారని మంచి మార్కులు సాధించి సీఎంకు రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలన్నారు.అదేవిధంగా కనగానపల్లి, చెన్నే కొత్తపల్లి మండలాల్లో తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి సీఎం జగన్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీలు హేమావతి, నాగార్జున, ఎంపీపీలు చిట్రెడ్డి జయలక్ష్మి, మీనిగి నాగమ్మ, కన్వీనర్లు జూటూరు శేఖర్, కగ్రా హనుమంతరెడ్డి, వైస్ ఎంపీపీలు, ఎన్నికల ఇంచార్జి చిట్రెడ్డి సత్తిరెడ్డి, ఎంఈఓలు, ఉపాధ్యాయులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు పట్టాల పంపిణీ

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ పట్టణంలో రాయపల్లి లే అవుట్ లో అర్హులైన 300 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను గురువారం ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. స్థానిక టవర్‌క్లాక్ వద్ద జరిగిన పంపిణీ కార్యక్రమానికి సర్పంచ్ లలిత అధ్యక్షత వహించగా యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై. ప్రణయ్ రెడ్డి, తహశీల్దార్ శ్రీధర్ రావు, డిప్యూటీ తహశీల్దార్ హరిప్రసాద్,ఎంపీడీఓ అమృత్ రాజ్, తదితరులు హాజరయ్యారు. ముందుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా లక్షలాది మందికి ఇళ్ల పట్టాలను అందజేసి దశల వారీగా ఇళ్లను నిర్మించి సీఎం జగన్ మహిళలకు ఆడపడచు కట్నంగా అందిస్తున్నారని కొనియాడారు. ఇళ్ల పట్టాను అందజేసిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం తరపున రూ.2 లక్షల అందించి ఇళ్ల నిర్మాణానికి సహకరిస్తామన్నారు. అలాగే వైఎస్సార్ జగనన్న కాలనీల్లో కనీస మౌలిక సదుపాయాలను కల్పించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు.ఇప్పటికే ఉరవకొండ లో అన్ని వసతులతో నిర్మించిన వైఎస్సార్ జగనన్న కాలనీ నిదర్శమన్నారు. ఒక్క ఉరవకొండ పట్టణంలోనే 3 వేలమందికి ఇళ్లపట్టాలు పంపిణీ చేసి ఒక కొత్త ఉరవకొండనే నిర్మిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు ,వార్డు సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, వైస్సార్సీపీ నాయకులు,మైనారిటీ, చేనేత విభాగం నేతలు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున లబ్ధిదారులు పాల్గొన్నారు.

కరువు సహాయక చర్యలు చేపట్టకపోతే ఉద్యమం తప్పదు

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లాలో గురువారం సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి.రంగయ్య ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి జాఫర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బి.కేశవరెడ్డి, ఏఐటియుసి జిల్లా నాయకులు మల్లికార్జున, గిరిజన సమాఖ్య నాయకులు రామాంజినేయులు హాజరైనారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ జిల్లాలో కరువు ప్రభావం 31 మండలాల్లో ఉంటే ప్రభుత్వం కరువు మండలాలుగా కేవలం 28 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించింది. మిగతా 3 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని, వెంటనే కరువు సహాయక చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా రానున్న రోజుల్లో సిపిఐ పార్టీ కార్యచరణలు రూపొందించు కొని కార్యక్రమాలు చేపడతామన్నారు. అంతేకాకుండా గత పది రోజులుగా అంగన్వాడీ వర్కర్స్ రోడ్ల మీదకు వచ్చి వివిధ రూపాల్లో నిరసనలు చేస్తున్నా ప్రభుత్వం పటించుకోడంలేదని ఎన్నికలకు ముందు పక్కరాష్ట్రాలకంటే 1000 రూపాయలు ఎక్కువగా ఇస్తానని హామీ ఇచ్చిన సంగతినే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మర్చిపోయాడు. తక్షణం అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రానున్న ఎన్నికల్లో జగన్ కు రాష్ట్ర ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ మండల కార్యదర్శి ఎం.నాగరంగయ్య, రైతు సంఘం నాయకుడు నారాయణరెడ్డి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె విరమించుకునేదేలేదు

విశాలాంధ్ర - పుట్లూరు : పది రోజులుగా అంగనవాడి టీచర్లు, హెల్పర్లు అనేక రూపాలలో సమ్మె కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడంలేదని,అంగన్వాడి టీచర్ సమస్యలు పరిష్కరించే వరకు ఈ సమ్మె ఇలా కొనసాగిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. అంగన్వాడి లీడర్ జిల్లా కార్యదర్శి రమాదేవి మాట్లాడుతూ సమస్యల పరిష్కరించకపోతే అనేక రూపాల్లో కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక జిల్లా అధ్యక్షుడు సూరి అంగన్వాడీ మండల అధ్యక్షురాలు జయలలిత,నార్పల ప్రాజెక్టు అధ్యక్షురాలు శ్రీదేవి,శశికళ, అనంతలక్ష్మి ,రమాదేవి,నాయకులు వెంకట చౌదరి, పెద్దయ్య, భాస్కర్ రెడ్డి అంగన్వాడి టీచర్లు హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

కారుణ్య నియామకాలు పత్రాలు ఇచ్చిన వీసి

విశాలాంధ్ర - జె ఎన్ టి యుఏ: జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఇంజినీరింగ్ కళాశాలలో స్వీపర్‌గా పని చేయుచున్న యస్.ముత్యాలప్ప అకాల మరణంతో కుమారుడు యస్.మూర్తి ప్రసాద్‌కి జూనియర్ అసిస్టెంట్‌గా,ఓటిపిఆర్ఐ కళాశాలలో కళాశాలలో స్వీపర్‌గా పనిచేయుచున్న ఎ.సుశీలమ్మ కుమారుడు ఎ.శివ సాయి కుమార్‌కి టైపిస్టుగా నియమిస్తూ నియామక పత్రాలను గురువారం పరిపాలన భవనంలో ఉపకులపతి ఆచార్య జి.రంగ జనార్ధన, రిజిస్ట్రార్ ఆచార్య సి. శశిధర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఇ.అరుణ కాంతి, ఓటిపిఆర్ ఇ డైరెక్టర్ ఆచార్య బి.దుర్గాప్రసాద్,యూనివర్సిటీ ఏఆర్ మురళి మోహన్‌రావు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్ ల పంపిణీ

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని పుట్లూరు రోడ్డు నందు ఉన్న కస్తూరిబా పాఠశాల నందు గురువారము 2వ విడత ఉచిత బైజూస్ కంటెంట్ తో కూడిన ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యతమైన విద్యను అందించడమే లక్ష్యంగా ఏంతో ప్రతిష్టాత్మకంగా ఈ బైజూస్ సిలబస్ తో కూడిన ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని భవిష్యత్తులో ఎన్నో ఉన్నత శిఖరాలు చేరుకోవాలని విద్యార్థినీలకు అభినందనలు తెలుపుతూ పుట్టినరోజు జరుపుకుంటున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మెంబర్ కురువ వెంకట రమణమ్మ ఎమ్మార్వో అలెగ్జాండర్ ఎంపీడీవో రంగారావు ఎంఈఓ నాగరాజు ఆ పాఠశాల ఎస్ ఓ మునెమ్మ పాల్గొన్నారు.

ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి : రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్ష అభియాన్ కింద వివిధ విభాగలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ మరియు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు డిమాండ్ చేసారు. గురువారం ఆర్ డి వో కార్యాలయం ముందు 2 వ రోజు సమ్మె మద్దతు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమానవేతనం అమలు చేయాలని,తక్షణమే ఎమ్ టి ఎస్అమలు చేసి వేతనాలు పెంచాలని, పిఆర్సిఅమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 20లక్షలు ఇవ్వాలని, సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఈపీఎఫ్, ఈహెచ్ఎస్ సౌకార్యం కల్పించాలని, రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని,చైల్డ్ కేర్ లివ్ లు అమలు చేయాలనీ డిమాండ్ చేసారు. జగన్ మోహన్ రెడ్డి అధికారం లోకి వస్తే చేస్తానని చెప్పి సమగ్ర శిక్ష ఉద్యోగులను మోసం చేసారని అధికారం లోకి వచ్చి 5 సంవత్సరాలు గడుస్తున్న ఈ ప్పటికి ఏ ఒక్క డిమాండ్ పరిష్కారం కాలేదన్నారు.ఉద్యోగులను మోసం చేశాడని, ఈ ప్పటికైనా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో రైతు సంగం జిల్లా కార్యదర్శి రమణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాల్సిందే

అంగన్వాడీల నిరసనకు మద్దతిచ్చిన సీపీఐ ఇంచార్జ్ పవిత్ర

విశాలాంధ్ర-మడకశిర: పది రోజులుగా అంగన్వాడీలు చేస్తున్న న్యాయ పోరాటానికి సిపిఐ ఇన్చార్జ్ ఆర్ జి పవిత్ర బుధవారం స్థానిక పట్టణంలోని ఐ సి డి ఎస్ కార్యాలయంలో మద్దతుగా నిలిచారు.ఈ సందర్భంగా పవిత్ర మాట్లాడుతూ వేతనాలు పెంచాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేస్తుంటే ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి పట్టించుకోక పోవడం సిగ్గుచేటు. అంగనవాడీలు కార్యకర్తలు మహిళలు అని చిన్న చూపు చూస్తున్నావా..? మహిళల ఓట్లతో ముఖ్యమంత్రి అయ్యావు అన్న మాట మర్చిపోతున్నావు.అదే మహిళలు తలుచుకుంటే నిన్ను గద్దె దించుతారని గుర్తుంచుకోవాలి.పది రోజులుగా మహిళలు రోడ్డున పడి ధర్నాలు చేస్తుంటే కనీసం పట్టించుకోక పోవడందారుణం.మా న్యాయమైన కోర్కెలను తీర్చకపోతే రోడ్డులో పెట్రోల్ పోసుకొని అంటించుకోవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈరోజు పుట్టినరోజు సందర్భంగా ఎన్నో లక్షల కోట్లు ఫ్లెక్సీలకు కేక్ లకు వృధా చేస్తున్నారు.అందులో ఒక్క శాతం వీరికి ఇస్తామని చెప్పలేకపోవడం బాధాకరమన్నారు. ప్రతిదానికి బటన్ నొక్కుతున్న ముఖ్యమంత్రి జగన్ ఇప్పటికైనా పుట్టినరోజు సందర్భంగా అంగనవాడీ కార్యకర్తల కోసం ఒక్కసారి బటన్ నొక్కాలని లేదంటే వచ్చే ఎన్నికల్లో మహిళలు నిన్ను ఓడిస్తారని హెచ్చరించారు.

రైతుపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోండి

సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

విశాలాంధ్ర - పుట్టపర్తి : చెన్నేకొత్తపల్లి మండలం నామాల గ్రామంలో ఓ రైతుపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని శ్రీ సత్య సాయి జిల్లా సీపీఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీ నాయకులు అండదండలతో ఓ ప్రజా ప్రతినిధి ఆ రైతు పై దాడికి దిగారు అన్నారు. రాజకీయ నాయకుల అండదండలతో భూ యజమానిపై దాడి చేసి ఆ రైతు పైన కేసు పెట్టడం దారుణమన్నారు. జగన్మోహన్ రెడ్డి రైతులను ఆదుకుంటామంటూ హామీలు ఇవ్వడం తప్ప ఇలాంటి వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు అన్నారు. ఆ రైతుకు భూమిపై పూర్తి హక్కులు ఉన్న రాజకీయ నాయకులు ఒత్తిడితో పోలీసులు చోద్యం చూస్తున్నారు అన్నారు. ఆ రైతుకు సిపిఐ పార్టీ ఎప్పుడు అండగా నిలుస్తుంది అన్నారు. దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోకపోతే ఉద్యమాలు చేయడానికి అయినా వెనకాడమన్నారు.

24న నవోదయ, సైనిక్ మోడల్ పరీక్ష

విశాలాంధ్ర-కదిరి: ఈనెల 24న(ఆదివారం)కెఎల్ ఎన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నవోదయ సైనిక్ మోడల్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు పాఠశాల డైరెక్టర్ రమేష్ తెలిపారు.ఈ మోడల్ పరీక్ష ఆదివారం ఉదయం 9గంటల నుండి 12.30వరకు ఉంటుదన్నారు.ఈ పరీక్షకు హాజరయ్యే విద్యార్థినీ విద్యార్థులు శనివారం లోపు 9398629919, 9492821129,9290448884 ఫోన్ చేసి తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని కదిరి తాలూకా పరిసర ప్రాంతాల విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని రమేష్ కోరారు.

పట్టుపడ్డాడు...ఎస్సై కొలువు సాధించాడు

విశాలాంధ్ర- బత్తలపల్లి: తను కలలును ఎలాగైనా సాధించుకోవాలని పట్టు పట్టి ఎస్సై కొలువును సాధించాడు ఆ యువకుడు. బత్తలపల్లి మండలం ఎం చెర్లోపల్లి గ్రామానికి చెందిన ఆలకుంట లక్ష్మీనారాయణ కుమారుడు అఖిల్ కుమార్ ప్రస్తుతం కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు. అయితే ఎలాగైనా ఎస్సై కావాలని తన తల్లిదండ్రులు ప్రోత్సహించడంతో పట్టుబట్టాడు. ప్రభుత్వం ఎస్సై ఉద్యోగాలకు నోటిఫికేషన్ జారీ చేయడంతో ఆ పోటీ పరీక్షలలో పాల్గొని తన సత్తా చాటి రాయలసీమ జోన్- 7లో విజయం సాధించాడు. ప్రస్తుతం ఆగలి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ డిప్యూటేషన్ పై పుట్టపర్తి సైబర్ సెల్ కు వెళ్లాడు. గురువారం ఫలితాలు విడుదల కావడంతో అఖిల్ కుమార్ తో పాటు తన తల్లిదండ్రులు కూడా సంతోషం అంతు పట్ట లేకుండా పోయింది. తల్లిదండ్రులు అఖిల్ కుమార్ కు మిఠాయిలు తినిపించి సంతోష వ్యక్తం చేశారు.

ఉద్యోగుల నిరవధిక సమ్మె ప్రారంభం

విశాలాంధ్ర-గోరంట్ల: విద్యా శాఖకు చెందిన (ఏస్ ఏస్ ఏ) కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఈనెల 20 నుండి తలపెట్టిన నిరవధిక సమ్మె కార్యక్రమానికి గోరంట్ల మండల అన్ని ఉపాధ్యాయ సంఘాలు కలిసి పుట్టపర్తి నందు ఏర్పాటుచేసిన నిరవధిక సమ్మె శిబిరానికి సంపూర్ణ మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా నాయకులు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు గత 20 సంవత్సరాలుగా ఉద్యోగాన్నే నమ్ముకుని పనిచేస్తున్న ఎస్ ఎస్ ఏ (కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్) సిబ్బందిని రెగ్యులర్ చేయడం, లేదా మినిమం టైం స్కేల్ (ఎంటిఎస్) ను వర్తింప చేయడం వంటి హామీలను తక్షణం అమలు చేయాలని, అరకొర జీతాలతో అలమటిస్తున్న ఎస్ ఎస్ ఏ సిబ్బందికి వేతనాలు రెండు మూడు నెలలు ఆలస్యం చేయడం తీవ్రమైన సంకట చర్యగా భావించి, వెంటనే జీతాలు విడుదల చేసి, ప్రతి నెలా క్రమం తప్పకుండా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మీరు చేస్తున్న ఉద్యమానికి మీ వెన్నంటే ఉంటామని, నిరుత్సాహం చెందకుండా ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేయాలని కోరారు.మా ఉపాధ్యాయ సంఘాల తరఫున ఎటువంటి సహాయానికైనా సిద్ధమని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి మండలం లోని ఉపాధ్యాయ సంఘం నాయకులు సుధాకర్ రెడ్డి, నాగరాజు, దామోదర్ రెడ్డి, నీలం అశోక్, బాలకృష్ణ, రవీంద్ర, ఆదినారాయణ, సూర్యనారాయణ రెడ్డి, సుధాకర్, మనోహర్ నాయక్, శివారెడ్డి మరియు గోరంట్ల మండల ఎస్ ఎస్ ఏ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఉపాధ్యాయ యూనియన్ వినతి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నందు ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే శంకర్ నారాయణను గురువారం ఉద్యోగ సంఘాలు నాయకుల కలసి వినతి పత్రాన్ని అందజేశారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రతి నెల 1వ తేదీన జీతాలు చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న అన్ని రకాల ఎరియర్స్ బకాయిలు విడుదల చేయాలని,ఎపిజిఎల్ఐ పిఎఫ్ లోన్లు పెట్టుకున్న వారికి నెలల తరబడి పెండింగ్లో ఉన్న బకాయిలు కూడా విడుదల చేయాలని ,కోరుతూ ఎమ్మెల్యే కు వినతి పత్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శెట్టిపి జయ చంద్రా రెడ్డి, సుధాకర్ , నరేష్, నారాయణ స్వామి, నబీ, రమేష్, ఉపేంద్ర, ఉపేంద్ర, గంగాధర్, మారుతీ, శేషాద్రి అశ్వర్థ, లక్ష్మా నాయక్, నాగేంద్ర సుబ్బరాయుడు, రమేష్ రామాంజినేయులు,సత్యామయ్య, పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి సృజనాత్మకంగా ఆలోచించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రతి విద్యార్థి సృజనాత్మకంగా ఆలోచించి , ప్రతీ అంశాన్ని పరిశీలనాత్మకంగా , హేతుబద్ధంగా చూడాలని జెవివి గౌరవాధ్యక్షుడు డాక్టర్ బషీర్ పేర్కొన్నారు. జేవీవీ ఆధ్వర్యంలో స్థానిక ఎన్జీఓ హోమ్ లో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి సైన్సు సంబరాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ బషీర్, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆదిశేషు మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాల నుంచి, ప్రకృతి నుంచి నేర్చుకోవాల న్నారు. చెకుముకి సైన్సు సంబరాల్లో పాల్గొనడం వల్ల ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు.సైన్సు లేనిదే ఈ భూమి మీద మానవుని మనుగడ సాధ్యం కాదని సైన్సు ను ప్రతి ఒక్కరూ హక్కు గా భావించాలన్నారు. సామాజిక సమస్యల పరిష్కారానికి ఉపయోగపడే సైన్సు ను ప్రచారం చేయడంలో జెవివి కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జేవీవి నాయకులు లోకేష్ , ఉపాధ్యాయులు ఆదినారాయణ, శేఖర్, మండలంలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-గోరంట్ల: అంగన్వాడీ కార్యకర్తలు న్యాయమైన డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 12 నుండి తలపెట్టిన నిరవధిక సమ్మె లో భాగంగా గోరంట్ల పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట మోకాళ్లపై నిరసన కార్యక్రమం నిర్వహించారు, నిరవధిక సమ్మె కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు పలికారు, చాలీచాలని వేతనాలతో అంగన్వాడీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగిన సందర్భంలో వారి పరిస్థితి వెంటనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలు ఇచ్చిన హామీ మేరకు వేతనాలు పెంచాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని డిమాండ్ చేశారు, వేతనాలు కూడా సకాలంలో రాక వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రతినెల ఉద్యోగుల మాదిరిగా ట్రెజరరీ ద్వారా అంగన్వాడి వర్కర్లకు హెల్పర్లకు వేతనాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా ఏఐసీసీ సభ్యులు మాజీ మంత్రి రఘువీరా రెడ్డి మరియు కాంగ్రెస్ పిసిసి అధ్యక్షులు దృష్టికి తీసుకెళ్లి వారి ద్వారా గవర్నర్ దృష్టికి అంగన్వాడి సమస్యలను తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేయడం జరుగుతుందన్నారు, వెంటనే డిమాండ్ పరిష్కరించాలని లేనిపక్షంలో అంగన్వాడి హెల్పర్ల నిరవధిక దీక్షలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ పాలసముద్రం నరసింహులు, జిల్లా ఉపాధ్యక్షులు రాజారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ లక్ష్మీనారాయణ,ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు టీడీ బాబు, కళ్యాణ్ కుమార్, మదార్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమ్మెకు గోరంట్ల కాంగ్రెస్ నాయకుల సంఘీభావం

కాంగ్రెస్ పార్టీ చేనేత రాష్ట్ర అధ్యక్షుడు నియామకం

విశాలాంధ్ర - ధర్మవరం : రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర చేనేత అధ్యక్షునిగా రంగన అశ్వత్థ నారాయణ ను ఎంపిక చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి వివిధ సేవలు చేస్తూ పట్టణంలో గుర్తింపు పొందడం జరిగింది. శాసనసభ ఎన్నికల్లో కూడా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు. ధర్మవరం పట్టణంలో ప్రముఖ చేనేత వ్యాపారవేత్తగా, పట్టణ ప్రజల యందు కూడా మంచి గుర్తింపు ఉంది.నియోజకవర్గంలోని సమస్యలను తెలుసుకుం టూ తనవంతుగా అధిష్టానానికి సమస్యలు తెలుపుతూ పరిష్కరించడంలో మంచి కీలక పాత్ర వహించారు. అనంతరం రంగనాథ నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర చేనేత అధ్యక్షులుగా నన్ను నియమించినందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. సి డబ్ల్యూ సి మెంబర్ రఘువీరా రెడ్డికి, పిసిసి అధ్యక్షులు రుద్రరాజుకు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాయలసీమ ఇంచార్జ్ జంగా గౌతం, మాజీ పిసిసి అధ్యక్షులు శైలజ నాథ్, పిసిసి ఉపాధ్యక్షులు కోటా సత్యనారాయణ, కేటి శ్రీధర్ కు, జిల్లా నాయకులకు, కార్యకర్తలకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. నా వంతుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, ప్రజల సమస్యలను పరిష్కరించుటలో నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంటె టెస్ట్

విశాలాంధ్ర-పెనుకొండ : ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు గురువారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. అందులో 13పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మండల విద్యాధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ పిల్లలు విద్యార్థి దశ నుంచే శాస్త్రీయ విజ్ఞానాన్ని రూపొందించుకోవాలని మూఢనమ్మకాల విశ్వాసాలను తొలగించుకొని శాస్త్రీయ విజ్ఞానంతో సైన్స్ వాస్తవ పరిశీలన చేసుకొని భవిష్యత్తులో విజ్ఞానంతో శాస్త్రవేత్తలుగా ఎదగాలని కోరారు. ఈ టేస్ట్ లో ప్రభుత్వ పరిధిలోని పాఠశాలలో మహాత్మా జోతిరవ్ పూలే రెసిడెన్షియల్ పాఠశాల, మరియు ప్రైవేటు పాఠశాలలో శాంతినికేతన్ స్కూల్ గెలుపొంది, జిల్లా స్థాయికి పోవడం జరిగింది. ఈ విద్యార్థులకు ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి 2 సుధాకర్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన జోన్ కమిటీ అధ్యక్షులు సుధాకర్,జోన్ ప్రధాన కార్యదర్శి ఇమ్రాన్ బాషా, ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, టీచర్స్ ప్రభాకర్, రమణమూర్తి, శశిధర్, ఉమ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్ ల పంపిణీ

విశాలాంధ్ర - గోరంట్ల : మండలంలోని మందలపల్లి వద్దగల కస్తూరిబా గాంధీ బాలికల విశ్వవిద్యాలయంలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని బైజూస్ కంటెంట్ గల ట్యాబ్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ ప్రమీల ముసలి రెడ్డి,ఎంపీపీ ప్రమీల మూర్తి, జడ్పిటిసి పాలే జయరామ్ నాయక్ చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.మండల విద్యాధికారి గోపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను టెక్నాలజీతో మరింత విద్య పట్ల అవగాహన పెంచుకోవడానికి ప్రభుత్వం దూర దృష్టితో ట్యాబ్లను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ స్పెషల్ ఆఫీసర్ సుధాబాయి, వైసిపి నాయకులు సుధాకర్ రెడ్డి, గణేష్, శంకర, నరసింహులుతో పాటు సచివాలయ సిబ్బంది, పాఠశాల అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్వాడి కార్యకర్తల నిరవధిక సమ్మె

విశాలాంధ్ర-గుడిబండ: గుడిబండ మండల కేంద్రంలో అంగనవాడి కార్యకర్తలు సహాయకులు గుడిబండ ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మెను కొనసాగించారు.ఈ సందర్భంగా వారు తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో గతంలో అంగన్వాడి కార్యకర్తగా పనిచేసిన శకుంతలమ్మ అంగన్వాడీ కార్యకర్తలకు మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ సభ్యులు మహదేవమ్మ,లక్ష్మీదేవి,తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి
10 రోజు పెద్ద ఎత్తున అంగన్వాడీల నిరసన

విశాలాంధ్ర-లేపాక్షి : గత పది రోజులుగా అంగన్వాడీ వర్కర్లు తమ సమస్యలు పరిష్కరించి కనీస వేతనం 26 వేలు అందజేయాలని ఉద్యోగ భద్రత కల్పిస్తూ తమన్న ప్రభుత్వ ఉద్యోగులుగా నియమించాలని నిరసన తెలుపుతున్న కనీసం ప్రభుత్వానికి కనువిప్పు కాకపోవడం సిగ్గుచేటని కాంగ్రెస్ మండల కన్వీనర్ గంగాధర్, రామాంజనేయులు, నాయకులు ఫిరంగి ప్రవీణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం అంగన్వాడీల జిల్లా నాయకురాలు సంపూర్ణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విరి సమస్యలు తెలుసుకొని జీతాలు పెంచిన విషయం విధేయతమే ఆంధ్రప్రదేశ్లో ఉన్న వైఎస్ఆర్సిపి ప్రభుత్వం కూడా జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నారు వీరికి మద్దతుగా మేము నిలిచామని తెలిపారు రాబోయే కాలంలో మా పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణలో ఇస్తున్న విధంగానే ఆంధ్రప్రదేశ్లో కూడా. జీతాలు పెంచుతారని నాయకులు వాపోయారు ఈ కార్యక్రమంలో లేపాక్షి టౌన్ ప్రెసిడెంట్ సద్రు, నాయకులు కల్లూరు గంగాధరప్ప, సంజీవప్ప, రామంజి, గంగప్ప, నరసింహమూర్తి,ఆనంద్, అశ్వర్థప్ప, నాగప్ప, సడ్లపల్లి బాబు పాల్గొన్నారు. మద్దతు తెలిపిన అనంతరం అంగన్వాడి కార్యకర్తలకు వాటర్ బాటిల్లు, బిస్కెట్లు అందించడం జరిగింది.

పంచాయతీ మేస్త్రీ మృతి

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల గ్రామపంచాయతీ లో మేస్త్రి గా పనిచేస్తున్న మేదర ఈశ్వరప్ప ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొంది ఇంటిలో విశ్రాంతి తీసుకుంటుండగా పరిస్థితి విషమించి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సమాచారం అందుకున్న సర్పంచ్ సరోజ నాగే నాయక్ ఆర్థిక సహాయం అందించారు. అలాగే ఈశ్వరప్ప మృతికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజారెడ్డి, వార్డు సభ్యులు,మేదర శంకర్, రంగారెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ సమరసింహారెడ్డి, తులసి కుమార్, జొన్న ఆంజనేయులు,భాస్కర్ రెడ్డి,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ముక్కోటి ఏకాదశికి సర్వం సిద్ధం

విశాలాంధ్ర - ధర్మవరం : పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో ఈనెల 23వ తేదీ ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లు సర్వం సిద్ధం చేయడం జరిగిందని ఆలయ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం, వైస్ చైర్మన్ కుండా చౌడయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆలయ కార్యాలయంలో మాట్లాడుతూ ఈనెల 23వ తేదీ శనివారం ముక్కోటి ఏకాదశి పర్వదినాన తెల్లవారుజామున రెండు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉత్తర ద్వార దర్శనము తదుపరి మధ్యాహ్నం రెండున్నర గంటల నుండి రాత్రి 10 గంటల వరకు దక్షిణ ద్వారా దర్శనమును భక్తాదులకు కల్పించబడునని తెలిపారు. అదేవిధంగా జనవరి 14వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు లక్ష్మీ చెన్నకేశవ స్వామి గోదాదేవి వాళ్ళ కళ్యాణ మహోత్సవం కూడా అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. ముక్కోటి ఏకాదశి రోజున అత్యంత వైభవంగా ప్రత్యేక పూల అలంకరణను భక్తాదులకు ఆకర్షించే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నరు. దాతలు స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి సహకారంతో పాలకవర్గము, దేవాలయ ఈవో వెంకటేశులు, ఆలయ అర్చకులు, సిబ్బంది నడుమ అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. సేవా వాలంటీర్లుగా సత్య సాయి సేవ సమితి, వాసవి సేవా సమితి, అయ్యప్ప సేవా సమితి తో పాటు స్వచ్ఛందంగా వాలంటీర్లు కూడా రానున్నారని తెలిపారు. ఈ ముక్కోటి ఏకాదశి పర్వదిన సందర్భంగా పుష్పాలంకరణ దాతలుగా రూ.4,116 నుండి ఒక లక్ష రూపాయల వరకు అనేకమంది దాతలుగా ముందుకు రావడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఉభయ దాతలుగా కీర్తిశేషులు ఓబులమ్మ దాశెట్టి నారాయణస్వామి వారి కుమారులు, అంబటి నాగరాజు అంబటి శ్రీధర్లు, పుష్ప అలంకరణకు గాను ఉభయ దాతలుగా కుందా శారదమ్మ, కుంద చౌడయ్య లు ఉత్సవమూర్తులకు పట్టు వస్త్రాలను సమర్పిస్తారని తెలిపారు. కావున భక్తాదులు ఈ ముక్కోటి ఏకాదశి వేడుకలకు అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ డైరెక్టర్ జగ్గాబరిని, ఆలయ మేనేజర్ రామశాస్త్రి, అర్చకులు కోనేరాచార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రఅభివృద్ధికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టి విశేష సేవలు అందించడం అభినందనీయమని మున్సిపల్ చైర్పర్సన్ కాచెర్ల లక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయ ఆవరణములో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, వార్డు కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు కలిసి ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్లు మాట్లాడుతూ ప్రజల నాయకుడిగా నిలిచిన వ్యక్తి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని, వారి బాటలో నడుస్తూ, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా, అభివృద్ధి ఆశయంగా తండ్రికి మించిన తనయుడుగా, ప్రజా క్షేత్రంలో ప్రజానాయకుడిగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పిటిసి, ఎంపీపీ, ఎంపీటీసీ, వైఎస్ఆర్సిపి పార్టీ సీనియర్, జూనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు ప్రభుత్వం పరిష్కారంచాలి

విశాలాంధ్ర-ధర్మవరం: మా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు మా పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని అంగన్వాడీ టీచర్లు, సిఐటియు నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద మానవహారాన్ని నిర్వహించి తమ నిరసన గలాన్ని వెలిబుచ్చారు. తదుపరి అంగన్వాడి కార్యకర్తలు పట్టణములోని పలు కూడలిలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ ధర్మవరం ప్రాజెక్టు యూనియన్ ప్రధాన కార్యదర్శి చంద్రకళ, పోతక్క, దిన,అరుణ మాట్లాడుతూ గత పది రోజులుగా తాము సమ్మె చేస్తున్న కూడా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. చాలీచాలని జీతాలతో తమ కుటుంబ పోషణ మాకు భారమైందని ప్రభుత్వానికి తెలిపిన కూడా స్పందన రాకపోవడం బాధాకరమన్నారు. అంగన్వాడీలకు తెలంగాణ రాష్ట్రము కన్నా అదనంగా వేతనాలు చెల్లించాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు గ్రాజువిటీని రాష్ట్రంలో అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలకు పెంచాలని, ఆఖరివేతనములో 50 శాతం పెన్షన్ ఇవ్వాలని, లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు ఇవ్వాలని, ఎఫ్ఆర్ఎస్ వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు కృష్ణవేణి భువనేశ్వరి లలిత అధిక సంఖ్యలో అంగన్వాడీ యూనియన్, సిఐటియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బిఎల్ఓ లను వెంటనే సస్పెండ్ చేయాలి

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం నియోజకవర్గంలో ఎన్నికల కమిషన్ నిబంధనను అతిక్రమించిన బిఎల్ఓ లను వెంటనే సస్పెండ్ చేయాలని కోరుతూ స్థానిక ఆర్డిఓ రమేష్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలోబూత్ లెవెల్ అధికారులు అధికార పార్టీకి అనుకూలంగా విచ్చలవిడిగా దొంగ ఓట్లు నమోదు చేస్తున్నారని పలు వివరాలను రాతతో కూడిన వాటిని విలేకరులకు వివరించారు. గత మూడు సంవత్సరాలుగా నివాసయోగ్యంగా లేని ఇంటి నెంబరు, డ్రాఫ్ట్ రోల్ లో అడ్రస్ తెలియని దొంగ ఓట్లు, అదేవిధంగా అడ్రస్ లేని వారిని ఓటర్ లిస్ట్ లో ఎక్కించడం, పట్టణములోని మారుతీ నగర్ లోని బూత్ నెంబర్ 258, కొన్ని వార్డుల్లో నివాసం ఉన్నా కూడా పేర్లు తొలగించడం, అర్హత ఉన్నా కూడా ఓటు నమోదుకు అవకాశం ఇవ్వకపోవడం, తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులనే ఒకే ఒక ఉద్దేశంతో దరఖాస్తును రిజెక్ట్ చేయడం జరుగుతోందని తెలిపారు. కావున ఎన్నికల నియమ నిబంధనలను అతిక్రమించిన బిఎల్ఓ లను వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పురుషోత్తం గౌడ్, తదితరులు ఉన్నారు.

5న ఓటరు జాబితా విడుదల చేస్తాం

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్రంలో ఎన్నికల రానున్న తరుణంలో జనవరి 5వ తేదీన ఓటర్ జాబితా ప్రకటనను విడుదల చేస్తామని ఆర్డిఓ రమేష్ రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా గురువారం వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఎన్నికల నమోదు విషయంలో వారు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పలు ఫిర్యాదులను వివిధ రాజకీయ పార్టీ నాయకులు ఆర్డీవో దృష్టికి తీసుకొని వచ్చారు. స్పందించిన ఆర్డీవో మాట్లాడుతూ ప్రతి ఫిర్యాదుకు పారదర్శకతో కూడిన విచారణ చేపట్టి న్యాయం చేస్తామని వారు హామీ ఇచ్చారు. డిసెంబర్ 9వ తేదీ వరకు వచ్చిన ప్రతి క్లైమ్ పై విచారణ జరిపి అన్ని పూర్తి చేశామని తెలిపారు. తదుపరి ఆన్లైన్లో వచ్చిన ప్రతి క్రైములు నిరంతరంగా విచారణ ద్వారా పూర్తి చేస్తామని తెలిపారు. ఎక్కడ ఎటువంటి తప్పిదాలు లేకుండా ఇప్పటికే బీఎల్ఓ లను హెచ్చరించడం జరిగిందని, సూపర్వైజర్లు సంబంధిత అధికారులు ఆకస్మిక తనిఖీలు కూడా నిర్వహించాలన్న ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఫారం-6,7,8 లపై అతి జాగ్రత్తగా పారదర్శకతో పని చేయడం జరుగుతుందని, అర్హత గల వారందరికీ కూడా ఓటు హక్కు కల్పించేలా గట్టి చర్యలు చేపడుతున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాసిల్దార్ యుగేశ్వరీ దేవి, ఉప తాసిల్దార్ అంపయ్య, వైయస్సార్, బిజెపి, టిడిపి, సిపిఎం,సిపిఐ, జనసేన పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఆర్టీసీ డిపో ఆవరణ నందు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు వైయస్సార్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ఆర్టీసీ ఉద్యోగులు కేకు కట్ చేసి ముఖ్యమంత్రి కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు నాగేంద్ర, జిల్లా నాయకులు ప్రసాద్, లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థను ప్రభుత్వ సంస్థలో విలీనం చేసి మంచి భరోసాను ముఖ్యమంత్రి కల్పించడం జరిగిందని, నష్టంలో ఉన్న ఆర్టీసీని లాభాల బాటలో నడిపించేందుకు వారి కృషి అభినందనీయమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వినూత్న విధానాల ద్వారా అన్ని వర్గాల వారికి, రైతులకు చిన్న పెద్ద వ్యాపారస్తులకు మేలు చేసిన ఘనత వారికే దక్కిందన్నారు. నవరత్నాలు పేరిట రాష్ట్ర ప్రజలకు అన్నగా అండగా ఉంటూ పేద ప్రజల హృదయాలలో గూడు కట్టుకున్న మహనీయుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో నాయకులు సీనయ్య, ముత్యాలప్ప, ప్రసాద్, నారాయణ, రవి, అధిక సంఖ్యలో అసోసియేషన్ ఉద్యోగులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 22,డిసెంబర్ 2023

సీఎం పుట్టినరోజు ఆగని గ్రూపుల గోల

విశాలాంధ్ర-చిలమత్తూరు రూరల్: మండలంలో గురువారం ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలలో ఆగని గ్రూపుల గోల వైసీపీలో గ్రూపుల గోల వాస్తవమైనప్పటికీ ఆయన పుట్టినరోజు కూడా ఎవరికి వారిగా విడిపోయి వేరువేరుగా సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు ఈ నేపథ్యంలో జడ్పిటిసి అనూష, మామ నాగరాజు యాదవ్ వర్గీయులు, శెట్టిపల్లి జగన్మోహన్ రెడ్డి, బలిజపల్లి రాజారెడ్డి, కనిశెట్టిపల్లి నరసింహారెడ్డి తదితరులు బస్టాండ్ ఆవరణంలోని రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి సీఎం జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు అదేవిధంగా ఎంపీపీ పురుషోత్తం రెడ్డి వర్గీయులు కోడూరు సింగల్ విండో అధ్యక్షుడు హనుమంత రెడ్డి, షాకీర్, భాస్కర్ రెడ్డి, హరి తదితరులు పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అయితే హిందూపురం నియోజకవర్గంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గ్రూపులన్నీ ఏకతాటిపైకి తీసుకురావాలని ఏకంగా రంగ ప్రవేశం చేసినప్పటికీ ఈ గ్రూపులు గాడిలో పడడం లేదు, అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పార్టీ అధిష్టానం ఘాటైన హెచ్చరికలు చేసిన కార్యరూపం దాల్చలేదనడానికి ఇదొక ఉదాహరణగా చెప్పవచ్చు. కాగా త్వరలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నప్పటికీ గ్రూపు రాజకీయాలు తగ్గడం లేదు అధికార పార్టీలో స్థానిక నాయకులు రెండు వర్గాలుగా విడిపోయి తమ కార్యక్రమాలు చేసుకుంటూ పోతున్నారు. ఈ గ్రూపుల వ్యవహారం తారాస్థాయికి చేరడంతో ఏ గ్రూపులో వెళ్ళాలో తెలియక డైలమాలో ఉన్నారు. కనీసం ఎన్నికల సమయంలోనైనా గ్రూపులన్నీ ఏకతాటిపైకి తీసుకువచ్చే సమర్థవంతమైన వ్యక్తి ఎవరు అనేది చర్చనీయాంశంగా మారింది.

అంగన్వాడీల సమస్యలు పరిష్కారించాల్సిందే



విశాలాంధ్ర-శెట్టూరు: అంగన్వాడీ వర్కర్ల న్యాయమైన కోర్కెల పరిష్కారం కోసం కొనసాగుతున్న నిరవధికసమ్మె గురువారం నాటికి పదవ రోజుకు చేరుకుంది. అంగన్వాడీ కార్యకర్తలంతా మండల కేంద్రమైన ఎమ్మార్వో కార్యాలయం వద్ద చెడు చూడకు చెడు వినకు చెడు మాట్లాడకు అనే వినాదాలు నిరసన చేపట్టారు. ప్రభుత్వ నికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. పది రోజులు అవుతున్నా కూడా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం నీచమైన చర్య అని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మా డిమాండు పరిష్కరించ లేనప్పుడు రాబోయే రోజుల్లో ఉద్రుతంగా నిరసన చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంగన్వాడీ వర్కర్ యూనియన్ పైన ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని, అంగన్వాడి వర్కర్లు జీతాలు పెంచాలని, న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు అపర్ణ, ద్రాక్షాయిని సరస్వతి,విశాలాక్షి, గౌరీ, అంజనమ్మ,, వన్నూరక్క అంగన్వాడి కార్యకర్తలు సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ పరీక్షకు కేజీబీవీ విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర - డి.హీరేహాళ్ : మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు 2023 పరీక్షలో భాగంగా గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డి హీరేహళ్ పాఠశాల నందు మండల స్థాయి చెకుముకి సైన్స్ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు హెచ్.సిద్దాపురం, డి.హీరేహాల్, పులకుర్తి, సోమలాపురం, కేజీబీవీ పాఠశాల, మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల, విద్యార్థుల పాఠశాల స్థాయి జట్టు హాజరు కావడం జరిగింది. ఈ పరీక్ష నందు మండల స్థాయిలో కేజీబీవీ విద్యార్థుల పాఠశాల స్థాయి జట్టు మొదటి స్థానంలో నిలిచి త్వరలో జరిగే జిల్లా స్థాయి చెకుముకి పరీక్షకు మండల స్థాయి జట్టుగాఎంపిక కావడం జరిగింది. ఎంపికైన జట్టుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం జన విజ్ఞాన వేదిక మండల కార్య నిర్వాకులు జగదీష్ ఆధ్వర్యంలో జరగగా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డి .హీరేహాల్ ప్రధానోపాధ్యాయురాలు రామాంజనమ్మ సహకారంతో యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ ,మోహన్ బాబు, జి .రామాంజనేయులు కార్యనిర్వాహణలో ఈ పరీక్షలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు నాగరాజు ,హరినాథ్ ,వాణి ,వరలక్ష్మి ,అనిత, తెలుగు ఉపాధ్యాయులు ఉరుకుందప్ప, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులుగా కోరి నాగరాజు

విశాలాంధ్ర-బొమ్మనహాల్: జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులుగా బొమ్మనహాల్ మండలం దర్గాహెరాన్నూరు గ్రామానికి చెందిన కోరి నాగరాజును ఎన్నుకున్నట్లు ఒక ప్రకటనలో కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ గురువారం ఒక ప్రకటన విడుదల చేసి జిల్లా కమిటీ సభ్యులను తెలిపారు. దర్గా హెరాన్నూరు గ్రామానికి చెందిన కోరి నాగరాజును జిల్లా ఉపాధ్యక్షులుగా ఎంపిక చేశారు. జిల్లా ఉపాధ్యక్షులుగా ఎంపిక చేయడంపై అభినందనీయమని నాకు అప్పగించిన బాధ్యతలను పార్టీకి తనవంతు గా కృషి చేస్తానని కోరి నాగరాజు తెలిపారు.

ఉచిత ట్యాబులు పంపిణి

విశాలాంధ్ర-యాడికి : యాడికి మండల కేంద్రములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థి, విద్యార్థినులకు మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు మరియు ఉప సర్పంచ్ కాసా చంద్రమోహన్ చేతుల మీదుగా టాబ్స్ పంపిణీ చేశారు. ఉపసర్పంచ్ ఎంపీటీసీ సభ్యులు అవుకు నాగరాజు, వార్డ్ మెంబెర్ బాలపెద్దయ్య, ఎస్సీసెల్ కన్వీనర్ పందు శ్రీరాములు, ఎంఈఓ కాశప్ప, హెచ్ ఏం, ఉపాధ్యాయ బృందం, పాల్గొన్నారు.

మహిళలతో ఎమ్మెల్యే ముఖాముఖి

విశాలాంధ్ర - బుక్కరాయసముద్ర : సంక్షేమమైనా అధికారమైనా మహిళలకే పట్టాభిషేకం దేశ చరిత్రలో మహిళా సాధికారతను శిఖరాగ్రానికి చేర్చిన సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డిది అని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. సీఎం జగన్ పుట్టిన రోజునుపురస్కరించుకుని, ఆయనకు అంకితం ఇస్తూ రూపొందించిన కార్యక్రమమే "మన మహిళలతో మన ఎమ్మెల్యే నూతన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మహిళలతో నేరుగా ముఖాముఖిలో పాల్గొని మహిళలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లవచ్చు వివిధ పథకాలకు సంబంధించి ఏవైనా ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉంటే తెలియజేయవచ్చు అభివృద్ధికి సంబంధించి సలహాలు సూచనలు ఇవ్వవచ్చు అన్నారు. బుక్కరాయసముద్రం మండలం నీలాంపల్లి గ్రామంలో శుక్రవారం సాయంత్రం 4గంటలకు లాంఛనంగా ప్రారంభం చేయనున్నారు.

మెగా టోర్నీ విజేత పెనుకొండ థండర్స్

విశాలాంధ్ర -సోమందేపల్లి : పెనుకొండ నియోజకవర్గ వైసిపి నాయకులు రమాకాంత్ రెడ్డి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఆర్కేపీఎల్ టీ -10 మెగా టోర్నమెంట్ గత నెల రోజులుగా జరుగుతుండగా సుమారు 70 టీములు పాల్గొన్నాయి. సోమందేపల్లి థలా ఏ లెవెన్స్ -పెనుకొండ థండర్స్ టీం ఫైనల్ కు చేరుకున్నాయి. ఫైనల్ మ్యాచ్ ను ముఖ్యమంత్రి జన్మదిన సందర్భంగా గురువారం నిర్వహించారు. ఈ ఫైనల్ మ్యాచ్ కు ముఖ్య అతిథులుగా వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర, పెనుకొండ కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి, రొద్దం జెడ్పిటిసి అక్కులప్ప, పరిగి బాలాజీ గోరంట్ల గంపల రమణారెడ్డి, ఈదులబలాపురం నాగభూషణ్ రెడ్డి పాల్గొన్నారు. పొగాకు రామచంద్ర తో టాస్ వేసి ప్రారంభించారు. పెనుకొండ తండర్స్ విజేతగా, సోమందేపల్లి థలాఎలెవెన్స్ రన్నర్స్ గా నిలిచాయి. విజేతలకు వైసిపి నాయకులు రమాకాంత్ రెడ్డి, పొగాకు రామచంద్ర, సర్పంచ్ గంగాదేవి నరసింహా మూర్తి, చేతుల మీదుగా కప్, లక్ష రూపాయల బహుమతి, విన్నర్స్ కు 50 వేల రూపాయల బహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కర్ర సంజీవరెడ్డి, దిలీప్ రెడ్డి, వైస్ ఎంపీపీ వెంకట్ నారాయణరెడ్డి, నాగభూషణ్ రెడ్డి, సజ్జరెడ్డి, గుడిపల్లి కళ్యాణ్, పెద్ద ఎత్తున ప్రేక్షకులు, నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

జీ తెలుగు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ లో మిస్ శెట్టి మిస్టర్ పోలిశెటి

విశాలాంధ్ర - అనంతపురం: కామెడీ అండ్ ఎమోషనల్ డ్రామాగా ప్రేక్షకులను మెప్పించిన మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా అందించనుంది. టాలీవుడ్ స్వీటీ అనుష్క శెట్టి, టాలెంటెడ్ హీరోనవీన్ పొలిశెట్టి నటించిన మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమా 24 సాయంత్రం 6 గంటలకు జీ తెలుగులో ప్రసారమవుతుందనీ సంస్థ ప్రతినిధులకు ఒక ప్రకటనలో తెలిపారు. అనుష్క శెట్టి, నవీన్ పొలిశెట్టి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రంలో మురళీశర్మ, అభినవ్ గోమఠం, నాజర్, సోనియా దీప్తి, జయసుధ,తులసి,మహేష్ఆచంట,భద్రం ఇతర పాత్రల్లో నటించారన్నారు.మహేష్ బాబు పి దర్శకత్వం,యూవీ క్రియేషన్స్నిర్మాణంలోలో రూపొందిన ఈ సినిమా థియేటర్లలో ప్రేక్షకులను మెప్పించిందన్నారు.వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ జీతెలుగులో సినిమా ప్రసారం సమయంలో ఛానల్ ఒకఆకర్షణీయమైన పోటీని నిర్వహిస్తోందన్నారు. సినిమాప్రసారంఅంతటాప్రేక్షకులుఐదుప్రశ్నలకుసమాధానం ఇవ్వాల్సి ఉంటుందన్నారు.ఈ కాంటెస్టో పాల్గొ నేందుకు వీక్షకులు క్యూఆర్ కోడ్ను స్కాన్ చేయవచ్చు,ఇచ్చిన నెంబర్కు మిస్డ్కాల్ ఇవ్వవచ్చన్నారు. లక్కీ విజేత లకు అద్భుతమైన బహుమతులు అందజేస్తారనీ వివారించారు.

మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు

విశాలాంధ్ర-యాడికి : యాడికి మండల కేంద్రంలో గత నాలుగు సంవత్సరాలుగా తమ సేవలు అందిస్తున్న మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సంస్థ సభ్యులు గురువారం నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం గొర్విమాని పల్లెలో అంత్యక్రియల కార్యక్రమం నిర్వహించారు.గొర్రె మాని పల్లె గ్రామానికి చెందిన జి సుబ్బరాయుడు అనారోగ్యం కారణంగా బుధవారం సాయంత్రం మరణించడం జరిగింది. మృతుడి కుమారుడు గత కొన్ని సంవత్సరాల కిందటే మరణించడం జి సుబ్బరాయుడు అనారోగ్యంతో చనిపోవడం తో మోయడానికి ఎవరూ లేక యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ని సంప్రదించడం జరిగింది. ఫౌండేషన్ సభ్యులు బడిగింజల వేణు,సాయి వరపు నాగరాజు,కావలి సుధాకర్, మెటికల చెన్నయ్య, సాకరే శంకరప్ప, నిచ్చెనమెట్ల చంద్రశేఖర్ శెట్టి యాడికి నుంచి గొర్వి మాని పల్లెకు వెళ్లి అతని అంత్యక్రియలు పూర్తి చేయడం జరిగింది.ఆ నలుగురు కార్యక్రమానికి తమ భుజం నిస్తూ సహకరిస్తున్న యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులను ఆ గ్రామ ప్రజలు అభినందించడం జరిగింది.

విద్యార్థులకు ట్యాబులు పంపిణీ

విశాలాంధ్ర-బొమ్మనహల్: మండలంలోని గోవిందవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మండల విద్యాధికారులు ఈరన్న మల్లికార్జున ప్రధానోపాధ్యాయుడు రాజ సూర్యుడు ఆధ్వర్యంలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి వైకాపా నాయకులు చంద్రశేఖర్ రెడ్డి లోకేష్ మనోహర్ శేట్టి వన్నూరు స్వామి నెమకల్ సర్పంచ్ వ రమేశ్వర వీరన్న గౌడ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద విద్యార్థులు చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో అనేక కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకుని తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ శాంతి మూర్తి పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి సరుకులు పంపిణీ జరగాలి

జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : ప్రజా పంపిణీ వ్యవస్థలో భాగంగా ప్రతి ఇంటికి సక్రమంగా నిత్యావసర సరుకులు పంపిణీ జరగేలా చర్యలు తీసుకోవా లని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం నగరంలోని ఐదవ రోడ్డులో ప్రజా పంపిణీ వ్యవస్థలో భాగంగా ఏ ఈ పి డి ఎస్ యాప్ ద్వారా వాలంటీర్లు చేసే డెజిగ్నేటెడ్ ప్రాం తాల అప్డేట్ విషయమై జాయింట్ కలెక్టర్ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలో భాగంగా అన్ని సరుకులు ప్రజలకు సక్రమంగా అందాలని,ఇందులో భాగంగా మరింత పటిష్టం గా వాలంటీర్ల వ్యవస్థను ఇందులో భాగస్వామ్యం చేసేందుకు చర్యలు తీసుకోవా లన్నారు. దీని ద్వారా లోపాలు లేకుండా ఇంటింటికి సరుకులు అందించే అవకాశం ఉంటుందన్నారు. ఏ ఈ పి డి ఎస్ యాప్ ద్వారా డెజిగ్నేటెడ్ ప్రాంతా లను జిల్లాలోని అందరు వాలంటీర్స్ ఆన్లైన్ రెండు రోజుల్లోగా నమోదు చేయా లని, తద్వారా జనవరి 2024 ఒకటవ తేదీ నుంచి ఎండియూ వాహనాలు షెడ్యూల్ ప్రకారం సంబంధిత లొకేషన్ లోకి వెళ్లి ఇంటింటికి నిత్యావసరాల పంపిణీ సక్రమంగా జరిగేలా సంబంధిత వాలంటీర్లు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ శోభారాణి, తహసిల్దార్ బాలకిషన్, సిఎస్డిటి దుర్గాప్ర సాద్, సచివాలయం వీఆర్వో, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

లీలావతి వృద్ధాశ్రమంలో అన్నదానం

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని రాయలచెరువు గ్రామంలో ఉన్న లీలావతి వృద్ధాశ్రమంలో గురువారం అన్నదానం చేసినట్లు ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కృష్ణవేణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెకానిక్ రామయ్య కూతురు నగరూరు రజిని పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహిం చినట్లు తెలిపారు. వృద్ధాశ్రమంలోని వృద్ధులు వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ క్రాఫ్ నమోదు వేగవంతంగా పూర్తి చేయాలి

విశాలాంధ్ర - ఉరవకొండ : రబి సీజన్ 2023 కు సంబంధించిన ఈ క్రాఫ్ నమోదును వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ తెలిపారు. గురువారం స్థానిక వీరశైవ కళ్యాణమండప ంలో ఉరవకొండ డివిజన్ స్థాయి వ్యవసాయ అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నెలాఖరు లోపల ఈ క్రాఫ్ నమోదు తో పాటు రైతుల ఈ కేవైసీ పూర్తి చేయాలని ఆదేశించారు. రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులో ఉంచిన ఎరువుల వివరాలు ఎరువుల ను,రైతులకు అమ్మినట్లయితే డబ్బులను వారికి కేటాయించిన ప్రభుత్వ ఖాతాకు జమ చేయాలని సూచించారు. ఇప్పటివరకు బకాయిలు ఉన్న మొత్తాలను వెంటనే జమ చేయని పక్షంలో శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ పద్మజ, టెక్నికల్ ఏవోలు రాకేష్ నాయక్,బాలు నాయక్, వెంకట్ కుమార్,మండల వ్యవసాయ అధికారులు శుభకర్, పెన్నయ్య, మధుకర్, స్వాతి, ఏఈఓ లు రైతు భరోసా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు



విశాలాంధ్ర-పామిడి: సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం టిబిసి రోడ్ లో దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బాణాసంచా కాల్చి కేక్ కటింగ్ చేసి సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జోజోడే కుమార్ వైయస్సార్సీపి సీనియర్ నాయకులు టిటి నాగభూషణరావు,బాల్ రెడ్డి,బూత్ కన్వీనర్ వెంకట్ గుప్తా,బీసీ పట్టణ అధ్యక్షులు చీమల నాగేష్,పట్టణ వైస్ కన్వీనర్ అక్కిలి శివారెడ్డి,ఖాదర్ పేట సర్పంచ్ దామోదర్ రెడ్డి,పెయింటర్ చంద్ర మనోజ్,12వ వార్డు ఇన్చార్జ్ నవీన్ కుమార్,11వ వార్డు సచివాలయ కన్వీనర్ హరికిషన్, పాల్గొన్నారు.

పేద మహిళలకు చీరలు పంపిణీ

విశాలాంధ్ర-నల్లమాడ: మండల కేంద్రముని ఎస్సీ కాలనీతో పాటు పెమన కుంటపల్లి తండా,అరవాండ్లపల్లి తండా,కుటాలపల్లి ఎస్సీ, ఎస్టీ, ఎద్దులవాండ్లపల్లి తండా తదితర కాలనీలో గురువారం ఏపి ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు టీడి క్రిష్ణసుమన్ రెడ్డి వారి కుంభ సభ్యులు ఆధ్వర్యంలో పేదలకు మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మళ్లీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని సీఎంగా చేయాలనిదే ధ్యేయంగా వుండాలని తెలిపారు. ఈయన వెంట ఎంపీపి సునితా బాయి, వెంకటరెడ్డి, రామాంజనేయులు తదితర లు పాల్గొన్నారు.

విద్యార్థులు ట్యాబులు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-తాడిమర్రి: ప్రభుత్వం విద్యార్థులకు అందించిన ట్యాబులను సద్వినియోగం చేసుకొని చదువులో బాగా రాణించాలని ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం మండల పరిధిలోని జిల్లా ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబులను పంపిణీ చేశారు. అనంతరం భువనేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటినుండే విద్యార్థులను పరిజ్ఞానం పెంపొందించేందుకుగాను ప్రభుత్వం ఈ పరికరా లను విద్యార్థులకు అందజేయడం జరిగిందన్నారు. విద్యకు సంబంధించి ఎన్నో పథకాలను,ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని తరిపించే పాఠశాల లను, మోడల్ స్కూళ్లను, కస్తూరిబాయ్ కాలేజీలను తయారు చేయడం జరిగిందన్నారు. ఎటువంటి డ్రాప్ అవుట్ లేకుండా ప్రతి విద్యార్థి పాఠశాలల్లో చదివే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. విద్యార్థులందరూ కష్టపడి చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు ప్రభుత్వానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకొని రావాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఇఓ మీనాక్షి దేవి, ఎంఈఓ కృష్ణమోహన్, తాడిమర్రి సర్పంచు పెద్ద ఓబులేసు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు డా.బిఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర - బుక్కరాయసముద్రం : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆదర్శప్రా యుడని,ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పిలుపునిచ్చారు. బుక్కరాయసముద్రం మండలం కొర్ర పాడు దగ్గర ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీ దళిత నాయకులు, దళిత సంఘాల నాయకుల సమక్షంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి డాక్టర్ బాబాసా హెబ్ అంబేద్కర్ చేసిన సేవలు నిరుపమానం అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు తీసుకొస్తూ ఆ మహనీయుని అడుగుజాడల్లో నడుస్తూ బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి జగనన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనార్టీలకు, అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మండలాల ఎస్సీ సెల్ కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళల చిరునవ్వు చూడడమే.. జగనన్న లక్ష్యం

వై.ఎస్.ఆర్.సి.పి. మహిళ రాష్ట్ర కార్యదర్శి దేశాయి భారతి

విశాలాంధ్ర-అమడగూరు: రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మహిళ ముఖంలో చిరునవ్వు చూడడమే జగనన్న లక్ష్యమని వై.ఎస్.ఆర్.సి.పి. మహిళ రాష్ట్ర అధ్యక్షులు దేశాయి భారతి పేర్కొన్నారు. గురువారం జననేత, సంక్షేమ పథకాల ప్రదాత, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను మండల వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీలో అత్యంత వైభవంగా నిర్వహించారు. తుమ్మల లో భారీ జన సందోహం మధ్య 51 కేజీల భారీ కేకును కట్ చేశారు. రాష్ట్ర వైఎస్ఆర్సిపి మహిళ అధ్యక్షురాలుగా నియమించిన దేశాయి భారతిని ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు మండల ప్రజల ఆధ్వర్యంలో భారతమ్మను దుశ్యాలవతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సోదరుడు శ్రీనివాస్ రెడ్డి,(వాసు), వై.సి.పి. సీనియర్ నాయకులు దేశాయి నాగేంద్ర కుమార్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో దేశాయి సుదర్శన్ రెడ్డి, జడ్పిటిసి శివశంకర్ రెడ్డి, మండల కన్వీనర్ సూర్యనారాయణ రెడ్డి,సూర్యనారాయణ రెడ్డి, అమడగూరు సచివాలయ కన్వీనర్ దొడ్డప్ప, జయప్ప, సర్పంచులు షబ్బీర్ భాష, శ్రీధర్ రెడ్డి, ఎంపీటీసీ పెద్దప్పయ్య, వాలంటీర్లు, పార్టీ నాయకులు కార్యకర్తలు మండల ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - తాడిమర్రి : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను డిసిఎంఎస్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చుట్టుపక్క గ్రామాల ప్రజలు, వైఎస్ఆర్సిపి పార్టీకి సంబంధించిన సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీ, జడ్పిటిసి తదితరులు పాల్గొని ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలలో భాగంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు బ్రెడ్లు పంపిణీ చేశారు. తదుపరి డిసిఎంఎస్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి గా నిలిచారని, నవరత్నాల పేరిట అన్ని వర్గాలకు సమ న్యాయం చేసిన ఘనత వారికే దక్కిందన్నారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పారల సావిత్రి భాస్కర్ రెడ్డి, ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్ రెడ్డి, ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, తాడిమర్రి సర్పంచ్ పెద్ద ఓబులేసు, మండల కన్వీనర్ రామాంజనేయులు, సచివాలయ కన్వీనర్ సాయినాథ్ రెడ్డి, పిన్నదరి పొట్టి సీనప్ప నాయుడు తదితరులు పాల్గొన్నారు.

జగన్ మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకోండ పట్టణము నందు గురువారం ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా మడకశిర రోడ్డులోని వై.యస్.ఆర్ సర్కిల్ వద్ద ఘనంగా కేక్ కట్ చేసి, దివంగత ముఖ్యమంత్రి వై.యస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం మరియు పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించిన వైఎస్ఆర్సిపి నాయకులు సానే ఉమారాణి, జడ్పిటిసి పద్మ ఆ క్కులప్ప, కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమారాణి ఇంటి వద్ద జగన్ జన్మదిన పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రెడ్ క్రాస్ సొసైటీ వారు 65 మందికి రక్తాన్ని సేకరించారు. రక్తము ఇచ్చిన వారికి సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. మంచి విందు భోజనాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక ప్రజాప్రతినిధులు,సర్పంచ్ నాగరాజు,ఎంపిటిసి శివయ్య, లక్ష్మీనారాయణ రెడ్డి, కృష్ణారెడ్డి, ముకుంద రెడ్డి, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విద్యార్థులకు ల్యాప్ టాప్ లు పంపిణీ

విశాలాంధ్ర - అగళి : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గురువారం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఎనిమిదవ తరగతి పాఠశాల విద్యార్థులకు ల్యాప్ టాప్ లను పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమానికి మండల విద్యాధికారి చంద్రశేఖర్, ప్రధానోపాధ్యాయులు వరదరాజు, మండల అధ్యక్షులు రేణుక కామరాజు, మండల పార్టీ కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, జేసీసీ కన్వీనర్లు మహేంద్ర, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ బీదరమ్మ చంద్రప్ప, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

ప్రకృతి వనరులపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-గుడిబండ: గుడిబండ ఎఫ్పిఓ కార్యాలయంలో ఎ.పి.మాస్ గుడిబండ ఎఫ్పీఓ ఆధ్వర్యంలో క్షేత్ర దినోత్సవం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో శాస్త్రవేత్తలు రైతులకు ఉన్న సందేశాల గురించి పంట సాగులో తీసుకోవలసిన మెలుకువలు, రసాయన ఎరువులు తగ్గించి సాంప్రదాయ పద్ధతిలో ప్రకృతి వనరులతో మరియు పశువుల ఎరువులను ఉపయోగించి వ్యవసాయం చేసే విధానాలను, పాడి పశువుల పెంపకం వాటి ద్వారా వచ్చే వాతావరణ మార్పులు దానికి అనుగుణంగా వ్యవసాయ పద్ధతుల గురించి, జీవన ఎరువుల తయారీ వాడకం గురించి రైతులకు అవగాహన కల్పించారు.అలాగే అధిక దిగుబడి పొందిన రైతులు, ఆదర్శ రైతుల అనుభవాలను వివరించారు .అలాగే ఎ.పి.మాస్ క్లైమేట్ స్మార్ట్ విలేజ్ ప్రాజెక్టు తరఫున చేస్తున్న కార్యక్రమాలను ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలను ప్రదర్శించి రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ కెఎన్ నరసయ్య, ఏరువాక డైరెక్టర్ రామసుబ్బయ్య,డాక్టర్ హరీష్, ఏపీ మాస్ డైరెక్టర్ గోపాల్ రాజు, డిపిఎం రామ్మోహన్ ,డిపిఎం ఫైనాన్స్ రామి రెడ్డి, డిపిఎం ఐబి నాగరాజు, ఏరియా కోఆర్డినేటర్ ఎస్ఆర్ నాగరాజు మండల వ్యవసాయ అధికారి వీర నరేష్, కెనరా బ్యాంక్ మేనేజర్ లోక్నాథ్ రెడ్డి,ఎఫ్ పి ఓ సీసీ దేవరాజు, అనిల్ కుమార్ ,ఎఫ్పిఓ సిబ్బంది, డైరెక్టర్లు రైతు సంఘాల సభ్యులు,ఆనిమేటర్లు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్ప యాత్రను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - హిందూపురం: పట్టణంలోని ఎంపీడిఓ కార్యాలయంలో గురువారం అన్ని శాఖల అధికారులతో డిపిఓ విజయ్ కుమార్, డి ఎల్ పి ఓ లు. సూర్యనారాయణ రెడ్డి, శివ కుమారి, డిఎల్ఓ. శివారెడ్డి, ఈ ఓ ఆర్ డి. నటరాజ్ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఈనెల 23న హిందూపురం రూరల్ పరిధిలోని కిరికెర ఎల్ ఆర్ జీ విద్యాలయం నందును, పూలకుంట పంచాయితీ నందును వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహిస్తారని, ఈ సమావేశంలో కేంద్ర సమాచార శాఖ మంత్రి దేవ సింహ చేహాన్, మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు. అన్ని శాఖల అధికారులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగభూషణ, అన్ని పంచాయతీల సర్పంచులు, పంచాయతీల సెక్రటరీలు పాల్గొన్నారు.

ఘనంగా జననేత జగనన్న జన్మదినం

విశాలాంధ్ర-తనకల్లు: జన నేత జగనన్న జన్మదినం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తనకల్లు ప్రభుత్వ ఆసుపత్రి నందు హాస్పిటల్ కమిటీ ఛైర్మెన్ రామ్ దేశాయ్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు బ్రెడ్లు అందజేసి ఆసుపత్రి పారిశుధ్య సిబ్బందికి నూతన వస్త్రాలు అందిచారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మధుసూధన్ రెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు చిదానందరెడ్డి, సంజీవరెడ్డి, బాల్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, కొండా మల్లికార్జున,గణేష్ రెడ్డి, హిమధర్ రెడ్డి ,ఈశ్వర్ రెడ్డి , జంగమ రెడ్డి, మహిళా కన్వీనర్ విజయలక్ష్మి, మైనారిటీ నాయకులు బి.ఎస్.నిజాం, రాజశేఖర్, సాయిప్రతాప్, శంకర్ రెడ్డి, మరాలపల్లి రమణ, హేమశేఖర్, ప్రభాకర్ రెడ్డి, రమేష్ నాయక్, రామకృష్ణ , తిమ్మయ్య, చంద్రప్ప, గంగాధర మరియు ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పరిగి: మండల కేంద్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఎమ్మెల్యే శంకర్ నారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక వైఎస్ఆర్ సర్కిల్ లో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండల కేంద్రంలో షాది మహల్ లో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు శంకర్ నారాయణ మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో వైయస్సార్సిపి పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, వైయస్సార్ అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.